ఆకాశవాణి హైదరాబాద్ కేంద్రం

ప్రాంతీయ వార్తా విభాగం

జాతీయ వార్తలు

తేది:23.04.2026 సమయం:07.05 గంటలు

ముఖ్యాంశాలు

1. తమిళనాడులో ఒకే విడతలో, పశ్చిమ బెంగాల్‌లో మొదటి దశ అసెంబ్లీ ఎన్నికల పోలింగ్ కొద్దిసేపటి క్రితం ప్రారంభమైంది.
2. ప్రధానమంత్రి నరేంద్ర మోదీపై అభ్యంతరకర వ్యాఖ్యలు చేశారన్న ఆరోపణలపై - కాంగ్రెస్ అధ్యక్షుడు మల్లికార్జున ఖర్గేకు - ఎన్నికల సంఘం 'షోకాజ్ నోటీసు' జారీ చేసింది.
3. హార్ముజ్ జలసంధి విషయంలో ఉద్రిక్తతలు మరింత తీవ్రరూపం దాల్చుతున్నాయి.
4. ఐపీఎల్ క్రికెట్ లో భాగంగా నిన్న రాత్రి లక్నోలో జరిగిన మ్యాచ్‌లో రాజస్థాన్ రాయల్స్ జట్టు లక్నో సూపర్ జెయింట్స్ జట్టుపై 40 పరుగుల తేడాతో విజయం సాధించింది.

--------------------------

**TN POLLING**

తమిళనాడులో కొత్త శాసన సభను ఎన్నుకోవడానికి ఈరోజు పోలింగ్ ప్రారంభమైంది. ఈ ఉదయం 7 గంటలకు ప్రారంభమైన పోలింగ్ సాయంత్రం 6 గంటల వరకు కొనసాగుతుంది. సాయంత్రం 6 గంటల లోపు క్యూలో ఉన్న ప్రతి ఒక్కరికి ఓటు వేయడానికి అనుమతిస్తారు. ఈరోజు ఒకే విడతలో మొత్తం 234 నియోజకవర్గాల్లో పోలింగ్ జరుగుతోంది. 4 వేల 23 మంది అభ్యర్థుల ఎన్నికల భవితవ్యాన్ని 5 కోట్ల 73 లక్షల మందికి పైగా ఓటర్లు నిర్ణయిస్తారు.
రాష్ట్రంలో శాంతియుతంగా పోలింగ్ జరిగేలా చూసేందుకు ఎన్నికల సంఘం విస్తృతమైన ఏర్పాట్లు చేసిందని ప్రధాన ఎన్నికల అధికారి అర్చన పట్నాయక్ తెలిపారు.

**NSD**

--------------------------

**WB -POLLING**

పశ్చిమ బెంగాల్‌లో అసెంబ్లీ ఎన్నికల మొదటి దశ పోలింగ్ కొద్దిసేపటి క్రితం ప్రారంభమైంది, సాయంత్రం 6 గంటల వరకు కొనసాగుతుంది. ఈ దశలో 16 జిల్లాల్లో విస్తరించి ఉన్న మొత్తం 152 నియోజకవర్గాల్లో పోలింగ్ జరగుతోంది. ఈ జిల్లాల్లో డార్జిలింగ్, కాలింపాంగ్, జల్‌పాయ్ గురి, అలీపూర్‌ద్వార్, కూచ్ బెహార్, ఉత్తర, దక్షిణ దినాజ్‌పూర్, మాల్దా, ముర్షిదాబాద్, బీర్‌భూమ్, పశ్చిమ బర్ధమాన్, పురూలియా, బాంకురా, ఝార్‌గ్రామ్, పశ్చిమ మేదినిపూర్, తూర్పు మేదినిపూర్ ఉన్నాయి. 1,478 మంది అభ్యర్థులు ఎన్నికల బరిలో ఉన్నారు. ఈ 152 నియోజకవర్గాల పరిధిలో 44 వేలకు పైగా పోలింగ్ కేంద్రాలను ఏర్పాటు చేశారు. వీటిలో 7 వేల 384 పోలింగ్ కేంద్రాలను "అత్యంత సమస్యాత్మక కేంద్రాలుగా గుర్తించారు. ఈ దశలో దాదాపు 3 కోట్ల 60 లక్షల మంది ఓటర్లు తమ ఓటు హక్కును వినియోగించుకుంటారు.

**NSD**

---------------------------

**ECI KHARGE**

ప్రధానమంత్రి నరేంద్ర మోదీపై అభ్యంతరకర వ్యాఖ్యలు చేయడం ద్వారా ఎన్నికల ప్రవర్తనా నియమావళి నిబంధనలను ఉల్లంఘించినందుకు గాను, కాంగ్రెస్ అధ్యక్షుడు మల్లికార్జున ఖర్గేకు ఎన్నికల సంఘం 'షోకాజ్ నోటీసు' జారీ చేసింది. చెన్నైలో నిర్వహించిన ఒక విలేకరుల సమావేశంలో ఖర్గే ఈ వ్యాఖ్యలు చేశారు. ఈ విషయంపై 24 గంటల్లోగా వివరణ ఇవ్వాలని - ఎన్నికల సంఘం ఖర్గేను ఆదేశించింది. ఈ విషయమై బీజేపీ సీనియర్ నాయకుడు, కేంద్ర మంత్రి కిరణ్ రిజిజుతో పాటు ఆ పార్టీకి చెందిన ఇతర నాయకుల నుండి ఫిర్యాదులు అందిన అనంతరం ఎన్నికల సంఘం ఈ నోటీసును జారీ చేసింది. కాంగ్రెస్ అధ్యక్షుడు ఖర్గే ఎన్నికల ప్రవర్తనా నియమావళి నిబంధనలను ఉల్లంఘించారని ప్రాథమికంగా భావిస్తున్నట్లు ఎన్నికల సంఘం పేర్కొంది.

**NSD**

---------------------------

**JITENDRA NUTRITION**

ఆహారపు అలవాట్లకు సంబంధించి దుష్ప్రచారం పట్ల అప్రమత్తంగా ఉండాలని కేంద్ర మంత్రి డాక్టర్ జితేంద్ర సింగ్ పిలుపునిచ్చారు. పోషకాహారం విషయంలో ప్రతి వ్యక్తికీ ప్రత్యేకమైన

విధానం ఉండాలని ఆయన అన్నారు. న్యూఢిల్లీలో జరిగిన ఒక కార్యక్రమంలో ప్రసంగిస్తూ ఆయన... ప్రతి వ్యక్తి తన శరీరం, జీవనశైలి అవసరాలకు అనుగుణంగా ఆహారం తీసుకునే విధానాన్ని మార్చుకోవాలన్నారు. కాలక్రమేణా ఆహారపు అలవాట్లలో శాస్త్రీయ అవగాహన మారుతూ వస్తోందని డాక్టర్ సింగ్ పేర్కొన్నారు. గతంలో రిఫైన్డ్ ఆయిల్స్ వాడకం పెరిగినా, ఇప్పుడు మళ్ళీ సాంప్రదాయక నూనెల వాడకం వైపు మొగ్గు చూపుతున్నారని అన్నారు. ఆహారం విషయంలో శాస్త్రీయమైన, వివేకవంతమైన నిర్ణయాలు తీసుకోవాలని సూచించారు.

**NSD**

--------------------------

**WEST ASIA UPDATE**

హార్ముజ్ జలసంధి విషయంలో ఉద్రిక్తతలు మరింత తీవ్రరూపం దాల్చుతున్నా . ఇరాన్‌పై నౌకాదళ దిగ్బంధం ముదురుతున్న తరుణంలో, ఆ ప్రాంతంలో కొత్త సంఘటనలు చోటుచేసుకుంటున్నాయి. తమ సముద్ర పరిమితి జోన్ లో భద్రతకు భంగం కలిగించాయనే కారణంతో రెండు సరుకు రవాణా నౌకలను స్వాధీనం చేసుకున్నట్లు ఇరాన్ ఇస్లామిక్ రివల్యూషనరీ గార్డ్ కార్ప్స్ ప్రకటించింది. అలాగే, ఒమన్ తీరానికి సమీపంలో మూడవ నౌకపై కాల్పులు జరిగినట్లు సముద్ర పర్యవేక్షణ సంస్థలు తెలిపాయి. వాషింగ్టన్‌లో వైట్ హౌస్ స్పందిస్తూ.. ఇరాన్‌తో జరిగిన రెండు వారాల కాల్పుల విరమణ గడువు ముగిసినప్పటికీ, తమ నౌకాదళ మోహరింపును యధాతథంగా కొనసాగిస్తామని సూచించింది. ఒక విస్తృత ఒప్పందం కుదిరే వరకు ఒత్తిడి కొనసాగుతుందని అమెరికా అధ్యక్షుడు డొనాల్డ్ ట్రంప్ స్పష్టం చేశారు. అయితే, "తేహ్రాన్‌తో సానుకూల మధ్యవర్తిత్వ ప్రయత్నాలు" జరుగుతున్నాయని, రాబోయే 72 గంటల్లో చర్చలు జరిగే అవకాశం ఉందని ఆయన సూచించారు. కాగా ఇరాన్ అధ్యక్షుడు మసూద్ పెజెష్కియన్ అమెరికా తీరును విమర్శిస్తూ.... వాగ్దానాల ఉల్లంఘన, దిగ్బంధనం, బెదిరింపులే నిజమైన చర్చలకు ప్రధాన అడ్డంకులని అన్నారు. ఇరాన్ ఎప్పుడూ చర్చలను ఒప్పందాలను స్వాగతిస్తుందని ఆయన పేర్కొన్నారు.

**NSD**

--------------------------

## INTER-MINISTERIAL BRIEFING

దేశంలో చమురు, గ్యాస్ సరఫరాకు అంతరాయం కలగకుండా చూస్తున్నామని కేంద్ర ప్రభుత్వం తెలిపింది. పశ్చిమ ఆసియా సంక్షోభంపై నిన్న న్యూఢిల్లీలో జరిగిన అంతర్-మంత్రిత్వ శాఖల సమావేశంలో పెట్రోలియం, సహజ వాయువుల మంత్రిత్వ శాఖ సంయుక్త కార్యదర్శి సుజాత శర్మ మాట్లాడుతూ... దేశంలో ఎల్‌పిజి, పిఎన్‌జి, పెట్రోల్, డీజిల్ సరఫరాలో అంతరాయం కలగకుండా ప్రభుత్వం సమర్థవంతమైన చర్యలు తీసుకుందని చెప్పారు. గృహ వినియోగ ఎల్‌పిజి సరఫరా సాధారణంగా ఉందని, నిన్న 45 లక్షలకు పైగా బుకింగ్‌లు నమోదయ్యాయని, సుమారు 51 లక్షల గృహ వినియోగ ఎల్‌పిజి సిలిండర్లు పంపిణీ చేశామని ఆమె తెలిపారు.

**BYTE - SUJATA SHARMA**

**NSD**

---------------------------

## RAJNATH- GERMANY

రక్షణ మంత్రి రాజ్‌నాథ్ సింగ్, జర్మనీ రక్షణ మంత్రి బోరిస్ పిస్టోరియస్ తో కలిసి జర్మనీలోని కీల్‌లో - **TKMS** జలాంతర్గామి నిర్మాణ కేంద్రాన్ని సందర్శించారు. అత్యాధునిక సాంకేతికతలు, అధునాతన నౌకాదళ సామర్థ్యాలను ఈ నిర్మాణ కేంద్రంలో ప్రదర్శించారని, ఇవి సముద్ర రంగంలో సహకారానికి పరస్పరం ప్రయోజనకరంగా ఉంటాయని రాజ్ నాథ్ సింగ్ పేర్కొన్నారు.

**NSD**

---------------------------

## IPL CRICKET

ఐపీఎల్ క్రికెట్ లో భాగంగా నిన్న రాత్రి లక్నోలోని ఏకానా క్రికెట్ స్టేడియంలో జరిగిన మ్యాచ్‌లో రాజస్థాన్ రాయల్స్ జట్టు లక్నో సూపర్ జెయింట్స్ జట్టుపై 40 పరుగుల తేడాతో విజయం సాధించింది. టాస్ గెలిచిన లక్నో సూపర్ జెయింట్స్ ముందుగా బౌలింగ్ ఎంచుకోవడంతో

మొదట బ్యాటింగ్ చేసిన రాజస్థాన్ రాయల్స్ నిర్ణీత 20 ఓవర్లలో 6 వికెట్ల నష్టానికి 159 పరుగులు చేసింది. 160 పరుగుల లక్ష్యంతో బరిలోకి దిగిన లక్నో జట్టు 18 ఓవర్లలో కేవలం 119 పరుగులకే ఆలౌట్ అయ్యింది.

కాగా ఈరోజు ముంబైలోని వాంఖడే స్టేడియంలో జరిగే మ్యాచ్ లో ముంబై ఇండియన్స్, చెన్నై సూపర్ కింగ్స్ జట్లు తలపడుతాయి.

**NSD**

--------------------------

**REV. IMD - WEATHER**

రానున్న రెండు రోజుల్లో దేశ రాజధాని ఢిల్లీలో వడగాల్పులు వీస్తాయని భారత వాతావరణ శాఖ ఎల్లో అలర్ట్ జారీ చేసింది. హర్యానా, చండీగఢ్, పంజాబ్, ఉత్తర ప్రదేశ్, మధ్యప్రదేశ్, ఛత్తీస్‌గఢ్, ఒడిశా, రాజస్థాన్, పశ్చిమ బెంగాల్‌లో కూడా ఇలాంటి పరిస్థితులే ఉంటాయని పేర్కొంది. రాబోయే రెండు మూడు రోజుల పాటు హర్యానా, చండీగఢ్, ఢిల్లీ, ఒడిశాలలో రాత్రుళ్లు వేడి వాతావరణం ఉండే అవకాశం ఉందని తెలిపింది.

**NSD**

--------------------------

**GUJARAT-VALSAD ACCIDENT**

గుజరాత్‌లోని వల్సాద్ జిల్లాలో ఒక వ్యాన్ బోల్తా పడిన దుర్ఘటనలో ఆరుగురు మరణించారు. మరో పది మంది గాయపడ్డారు. సుమారు 28 మందితో ప్రయాణిస్తున్న వ్యాన్ కప్రాడా తాలూకాలోని వీరక్షేత్రం వద్ద వాహనంపై డ్రైవర్ నియంత్రణ కోల్పోవడంతో ఈ ప్రమాదం సంభవించింది. పోలీసులు కేసు నమోదు చేసి ధర్యాప్తు జరుపుతున్నారు.

**NSD**

--------------------------

**BS: MEENU EP-I 22.04.2026**

**GUJARAT-VALSAD ACCIDENT**

Six people died in a road accident after a pickup van overturned in Gujarat's Valsad district. Ten others were injured and shifted to the Kaprada CHC Centre for treatment. Around 28 people were travelling in the pickup van to attend a family function. The accident occurred when the driver lost control of the vehicle near Virkshetra in Kaprada taluka. The Kaprada police is doing further investigation.

**Pravesh Adiacha / Ahmedabad / MAIL/2032 HRS.**

**SHUKLA MP-I 23.04.2026**

**ECI KHARGE**

The Election Commission has issued show cause notice to Congress President Mallikarjun Kharge for violating the provisions of Model Code of Conduct for the use of derogatory remarks against Prime Minister Narendra Modi. Mr Kharge had made these remarks during a press conference in Chennai. The poll body has asked Mr Kharge to explain his stand within 24 hours. The notice was issued by the Commission after it received complaints from senior BJP leader and Union Minister Kiren Rijiju and other office bearers of the party in this regard. The Commission said that it is prima-facie of the opinion that the Congress President has violated the provisions of the MCC.

**CB/ANAND/BHANU/0345**

**BS EP I**

**22.4.26**

**JITENDRA NUTRITION**

Union Minister Dr. Jitendra Singh has called for caution against diet-related misinformation and disinformation and also stressed individualized approach to nutrition. Dr Singh was speaking at the launch of the book Smart Calories and Common Sense: An Evidence-Based Guide to Indian Diets in New Delhi. The Minister said diet cannot be reduced to generalized prescriptions or uniform charts, and each individual must understand and adapt according to their own body, lifestyle, and metabolic needs.

Highlighting the evolving dietary trends, Dr. Jitendra Singh referred to changing scientific views over the years, from refined oils to traditional fats, and from sugar substitutes to natural alternatives, indicating that

scientific understanding in nutrition continues to evolve. He said that conclusions in dietary science are often based on population-level evidence and may not apply uniformly to every individual.

**<><>Bhanu/2058 hrs**

**SJA::SUSHMA NP-II**
**22.04.2026**
**WEST ASIA UPDATE**

A volatile standoff in the Strait of Hormuz is deepening  in the past few hours as the naval blockade of Iran intensifies, with new incidents reported in and around . Iran's Islamic Revolutionary Guard Corps says it has seized two container ships for "disrupting order and safety" within a declared maritime exclusion zone. Maritime monitoring agencies also report a third vessel was fired upon near the coast of Oman, sustaining significant damage to its bridge, though no casualties have been confirmed.

In Washington, the White House has indicated it will maintain its current naval posture despite the expiry of a two week ceasefire framework with Iran. President Donald Trump said pressure would continue until a broader agreement is reached, while also suggesting that "positive mediation efforts with Tehran" could lead to talks within the next 72 hours.Iranian President Masoud Pezeshkian, responding in a social media post, stated that "breach of commitments, blockade and threats are main obstacles to genuine negotiations," adding that Iran "has welcomed dialogue and agreement and continues to do so.

Meanwhile, diplomatic activity is picking up on a parallel track, as Lebanese and Israeli representatives get set for a second round of US led negotiations in Washington. Beirut is likely to seek a one month extension of the existing ceasefire to prevent renewed escalation.On the ground, Israeli military operations in southern Lebanon remain ongoing, while Hezbollah continues to target positions with drone attacks. A new government assessment released on Wednesday estimates that more than 50,000 homes were damaged or destroyed in Lebanon during the latest conflict with Hezbollah.

**Vinod Kumar/Dubai/MAIL/0032 HRS**

**SHUKLA MP-II 23.04.2026**
**IPL CRICKET**

In IPL cricket, Rajasthan Royals beat Lucknow Super Giants by 40 runs last night. Chasing a target of 160, Lucknow Super Giants could made only 119 runs in 18 overs at Bharat Ratna Shri Atal Bihari Vajpayee Ekana Cricket Stadium in Lucknow. Super Giants won the toss and opted to bowl.

Put into bat first, Rajasthan Royals posted 159 for six in 20 overs. The win took Royals to the second spot with 10 points from seven games despite a shoddy batting effort. LSG, on the other hand, remained 9th after a fourth straight defeat. Ravindra Jadeja was declared player of the match.

Today, Mumbai Indians will play with Chennai Super Kings at Wankhede Stadium in Mumbai at 7.30 pm.

**VISHAL/NET/CB/0410**

**SHUKLA** **MP-I**

**23.04.2026**

**TN - POLLING**

Tamil Nadu will go to polls today to elect a new assembly. The voting will begin at 7 AM and continue till 6 PM. Any voter standing in the queue before 6 PM will be allowed to vote. Polling will take place in all 234 constituencies in the single phase today. Over 5.73 crore voters will decide the electoral fate of 4,023 candidates in the fray.

Chief Electoral Officer Archana Patnaik said that extensive, multi-layered, and comprehensive arrangements made by the Election Commission to ensure smooth, orderly, and peaceful polling in the state. More than 75 thousand polling stations have been established across the state to facilitate voter participation and ensure accessibility.

Security arrangements have been significantly strengthened and scaled up, with deployment of about 84 thousand police personnel across the state at polling stations, strong rooms, and other sensitive locations to maintain law and order. In addition to this, 300 companies of CAPF, including CRPF personnel, have been stationed across sensitive and vulnerable areas to maintain peace and prevent any untoward incidents during the polling process.

Flying squads, surveillance teams, and static monitoring units have been actively deployed and are continuously working across districts to

check violations of the Model Code of Conduct and to respond promptly to any complaints.

Mobile phones will not be allowed inside polling stations, and special arrangements have been made at polling booths for voters to safely deposit their devices before entering the polling premises to cast their votes.

The results of West Bengal, Tamil Nadu along with Assam, Kerala and Puducherry will be declared on May 4.

**NET/AGENCIES/CB/0550**

**SHUKLA MP-I**

**23.04.2026**

**WB -POLLING**

The first phase of assembly elections will be held in West Bengal today. The polling, which will begin at 7 AM, will continue till 6 PM. A total of 152 constituencies spread over 16 districts will go to polls in this phase. These districts include Darjeeling, Kalimpong, Jalpaiguri, Alipurduar, Cooch Behar, Uttar and Dakshin Dinajpur, Malda, Murshidabad, Birbhum, Paschim Bardhaman, Purulia, Bankura, Jhargram, Paschim Medinipur, and Purba Medinipur. There are 1,478 candidates in the fray. More than 44,000 polling booths have been set up across 152 constituencies. Out of these, 7,384 booths have been flagged as "super-sensitive" or "critical". About 3.6 crore voters are expected to exercise their franchise in this phase.

Election Commission has deployed 2,407 Central Armed Police Forces (CAPF) companies with over 2.4 lakh personnel to ensure free and fair polling. Quick Reaction Teams (QRTs) have been positioned around polling stations. The Election Commission has also introduced a dedicated toll-free number 18003450008 and an email ID, wbfreeandfairpolls@gmail.com, for complaints. The poll body has expanded voter facilitation with Braille-enabled EVMs, ramps, priority queues; and intensified observer deployment.

Assured Minimum Facilities and voter assistance will be provided at all the polling stations. Mobile phone deposit facility for voters will be provided outside the entrance of the polling station.

NET/AGENCIES/CB/0500

**SJA NP-1 22.04.2026**

**RAJNATH- GERMANY**

Defence Minister Rajnath Singh visited TKMS submarine building facility in Kiel, Germany today. In a social media post, Mr Singh said that he was accompanied by the German Defence Minister Boris Pistorius. The Minister added that the visit showcased cutting-edge technologies and advanced naval capabilities, which will be mutually beneficial for cooperation in maritime domain.

**<><>SAKLEN/2224 HRS**